## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 65 సోమవారం, జూన్ 3, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8




## రైతు సంక్షేమం, ఆడబిడ్డల అభ్యుదయం

# మా ప్రభుత్వ లక్ష్యం: రేవంత్‌రెడ్డి

మూడు ప్రాంతాలకూ త్వరలో అభివృద్ధి ప్రణాళికలు ప్రకటిస్తామని సీఎం అన్నారు. ఆదివారం పరేడ్ గ్రౌండ్ లో జరిగిన తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో సిఎం రేవంత్ పాల్గొని మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వెంటనే బానిస సంకెళ్లను తెంచి ప్రజాపాలనను అందిస్తున్నామని సిఎం తెలిపారు. దొరల తెలంగాణను ప్రజా తెలంగాణగా మార్చామని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో పాలకులు, పాలితుల మధ్య గోడలు బద్దలు కొట్టామని వివరించారు. ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించేలా తెలంగాణ చిహ్నం ఆవిష్కరిస్తామన్నారు. మూసీ సుందరీకరణ పథకం ద్వారా వెయ్యి కోట్లతో పరివాహక ప్రాంతం ఉపాధికల్పన జోన్ గా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆర్థిక క్రమ శిక్షణకు ప్రాధాన్యం ఇస్తూనే అభివృద్ధిలో రాజీలేని కృషి చేస్తామని.. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ పటంలో నిలిపేలా అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

### .ఆడబిడ్డల ప్రభుత్వం

మహాలక్ష్మీ పథకం ద్వారా కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్నది మా సంకల్పం. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తాం. విద్యార్థుల యూనిఫార్మ్స్ కుట్టే ఆర్డర్ మహిళా సంఘాలకే అప్పగించాం. గ్యాస్ బండను కేవలం రూ.500కే ఇచ్చే పథకాన్ని ప్రారంభించాం.తెలంగాణ అంటే పోరాటం.. రాష్ట్ర చిహ్నంలో అది ప్రతిబింబించాలిచిహ్నం ఒక జాతి చరిత్రకు అద్దం పడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంతకుముందు జాతీయ పతాకాన్ని సీఎం ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'ను సీఎం రేవంత్ విడుదల చేశారు అనంతరం జై తెలంగాణ నినాదంతో ప్రసంగాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్రెడ్డి .. జాతి చరిత్ర మొత్తం నిక్షిప్తమై ఉండేది చిహ్నంలో మాత్రమేనని తెలిపారు. తెలంగాణ అంటే ధిక్కారం, పోరాటం అని.. రాష్ట్ర అధికారిక చిహ్నంలో అది ప్రతిబింబించాలని వ్యాఖ్యానించారు. ఆ దిశగా ప్రజా ప్రభుత్వం నూతన చిహ్నాన్ని రూపొందించే పనిలో ఉందని వెల్లడించారు. వివిధ వర్గాల నుంచి వచ్చిన సూచనలు, సలహాలు పరిగణనలోకి తీసుకుని నూతన చిహ్నాన్ని రూపొందించే పనిలో ఉన్నామని స్పష్టం చేశారు.

### రైతును రాజును చేయడం మా సంకల్పం

రైతు బాగుంటే రాష్ట్రం పచ్చగా ఉంటుందని విశ్వసించే ప్రభుత్వం ఇది. గతంలో రైతుకు ఉచిత విద్యుత్, రుణమాఫీ చేసిన చరిత్ర మాది. ఆ ట్రాక్ రికార్డును ప్రజా ప్రభుత్వం కొనసాగిస్తోంది. రైతుకు ఆర్థిక సాయం పథకంలో భాగంగా 69 లక్షల మందికి చెప్పిన మాట ప్రకారం రూ.7,500 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశాం. ఇటీవల అకాల వర్షాలతో పంట నష్టం జరిగితే ఎకరాకు 10 వేల రూపాయలు పరిహారం ఇచ్చాం. ధాన్యం సేకరణ కోసం 7,245 కేంద్రాలు తెరిచాం. ఎలాంటి షరతులు లేకుండా తడిసిన ధాన్యం కొంటున్నాం. తరుగు విషయంలో రైతు నష్టపోకుండా చూస్తున్నాం. నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాం. గ్రీన్ తెలంగాణ..స్వల్పకాలిక ఆలోచనలు కాదు%ొ% దీర్ఘ కాలిక ప్రణాళికలతో భవిష్యత్ కు పునాదులు వేస్తున్నాం. మొత్తం తెలంగాణకు 'గ్రీన్ తెలంగాణ 2050 మాస్టర్ ప్లాన్' తయారు చేస్తున్నాం. రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజిస్తున్నాం. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న ప్రాంతం అర్బన్ తెలంగాణ, ఔటర్ రింగ్ రోడ్డు నుండి రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రాంతం సబ్ అర్బన్ తెలంగాణ, రీజినల్ రింగ్ రోడ్డు నుండి తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల వరకు ఉన్నది గ్రామీణ తెలంగాణగా నిర్ధారించాం. మూడు జోన్లలో ఎక్కడ ఎలాంటి అభివృద్ధి జరగాలి.. ఎక్కడ ఏ రకమైన మౌలిక సదుపాయాల కల్పన జరగాలన్నది ఈ మెగా ప్రణాళికలో విస్పష్టంగా ప్రకటిస్తాం.మూసీ సుందరీకరణ..మూసీ సుందరీకరణ పథకం ద్వారా పరివాహక ప్రాంతాన్ని ఉపాధి కల్పన జోన్గా తీర్చిదిద్దబోతున్నాం. దీని కోసం ఇప్పటికే వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించాం. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను ఈ పథకం మరోస్థాయికి తీసుకువెళ్లుతుందనడంలో సందేహం లేదు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ అరెస్టు కావడం తథ్యం: కోమటిరెడ్డి


**తెలంగాణలో కొనసాగుతున్న ఫోన్ ట్యాపింగ్ ప్రకంపనలు**

**ఫోన్ ట్యాపింగ్ ఒక నీచమైన వ్యవహారం అని కోమటిరెడ్డి ఫైర్**

**ఫోన్ ట్యాపింగ్ తో వేల కోట్లు వసూలు చేశారని ఆరోపణ**

**ప్రభాకర్ రావును భారత్ రాకుండా ఆపేందుకు హరీశ్ అమెరికా వెళ్లాడన్న కోమటిరెడ్డి**

**ఇరుక్కుపోయామని తెలిసే కేసీఆర్ మేనల్లుడ్ని అమెరికా పంపారని వ్యాఖ్యలు**



తెలంగాణ రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నేడు సంచలన ఆరోపణలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావుపై కోమటిరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ అరెస్ట్ తథ్యమని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ అనేది ఒక నీచమైన వ్యవహారం అని విమర్శించారు. ప్రభాకర్ రావు అనే రిటైర్డ్ అధికారి నేతృత్వంలో పనిచేసేలా రాధాకృష్ణ రావు, ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న తదితరులతో ఒక రౌడీ గ్యాంగ్ మాదిరిగా ఏర్పాటు చేసి ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడ్డారని మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ లు చేసి వేల కోట్లు వసూలు చేశారని మండిపడ్డారు. ఎంత పెద్ద తప్పు చేశావ్ కేసీఆర్ నువ్వు? అని వ్యాఖ్యానించారు. "అందరం ఇరుక్కున్నాం... ఇక లాభం లేదు అని కేసీఆర్ తెలుసుకున్నారు. ప్రభాకర్ రావు అమెరికా నుంచి వస్తున్నాడని, ఆయన ఇక్కడికొచ్చి అప్రూవర్ గా మారితే తామంతా దొరికిపోతామని తెలుసుకుని, ముందే తన మేనల్లుడు హరీశ్ రావును అమెరికా పంపించారు. మే 26న ఎమిరేట్స్ విమానం (ఫ్లయిట్ నెం. ఈకే 525) వేకువ జామున 4.35 గంటలకు శంషాబాద్ నుంచి బయల్దేరింది. ఆ విమానంలో హరీశ్ అమెరికా వెళ్లాడు. తిరిగి అమెరికా నుంచి ముంబయి మీదుగా నిన్న ఉదయం 7.30 గంటలకు హైదరాబాద్ లో దిగాడు. ఆ టెలిఫోన్ ట్యాపింగ్ దొంగ ప్రభాకర్ రావు అమెరికాలోని చికాగో, కొలరాడో ప్రాంతాల్లోనే తిరుగుతున్నాడు. హరీశ్ రావు ఎవరికీ చెప్పకుండా దొంగచాటుగా ఫ్యామిలీతో కలిసి అమెరికా పోయి ప్రభాకర్ రావు ను కలిశాడు. కనీసం మీడియా వాళ్లకు కూడా హరీశ్ రావు ఎక్కడికి వెళ్లాడో తెలియదు. హరీశ్ రావు అమెరికా వెళ్లిన సంగతి ఎయిర్ పోర్టుకు వెళితే అన్ని వివరాలు లభ్యం అవుతాయి. ప్రభాకర్ రావును భారత్ కు రాకుండా ఆపేందుకు హరీశ్ రావు అమెరికా వెళ్లారు" అంటూ కోమటిరెడ్డి ఆరోపణలు చేశారు.




# టీడీపీకి సొంతంగానే మ్యాజిక్ ఫిగర్

## ::: ఇండియాటుడే ఎగ్జిట్ పోల్

ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి జాతీయ మీడియా సంస్థ ఇండియా టుడే-మై యాక్సిస్ ఎగ్జిట్ పోల్ లో ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి 98 నుంచి 120 స్థానాల వరకు గెలుచుకుంటుందని ఇండియా టుడే-మై యాక్సిస్ ఎగ్జిట్ పోల్ పేర్కొంది. టీడీపీకి సొంతంగా 78 నుంచి 96 అసెంబ్లీ స్థానాలు వస్తాయని వెల్లడించింది. ఏపీలో మొత్తం అసెంబ్లీ సీట్లు 175 కాగా... ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్.. 88 స్థానాలు. ఆ లెక్కన మిత్రపక్షాలతో పనిలేకుండానే టీడీపీ మ్యాజిక్ ఫిగర్ ను అందుకుంటుందని వివరించింది. ఇక, టీడీపీ భాగస్వామ్య పక్షాలైన జనసేన 16 నుంచి 18 అసెంబ్లీ స్థానాలు, బీజేపీ 4 నుంచి 6 స్థానాల వరకు గెలుచుకునే అవకాశముందని వివరించింది. అదే సమయంలో అధికార వైసీపీ 55 నుంచి 77 స్థానాలు గెలుచుకుంటుందని అంచనా వేసింది. రాష్ట్రంలో దాదాపు అంతరించిపోయిన కాంగ్రెస్ పార్టీ 0-2 స్థానాల్లో ఉనికిని చాటుకునే అవకాశముందని ఇండియా టుడే- మై యాక్సిస్ వెల్లడించింది. ఇక లోక్ సభ ఎన్నికల్లో టీడీపీ 13 నుంచి 15 స్థానాలు, బీజేపీ 4 నుంచి 6 స్థానాలు, వైసీపీ 2 నుంచి 4 స్థానాలు, జనసేన 2 స్థానాలు గెలిచే అవకాశమున్నట్టు వివరించింది.

# ఎల్లుండే కౌంటింగ్.... పోస్టల్ బ్యాలెట్లపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన వైసీపీ




పోస్టల్ బ్యాలెట్లపై ఆర్వో సీల్ విషయంలో ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తిన్న వైసీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్ ఫారం-13ఏపై ఆర్వో సంతకం, స్టాంపు, హోదా వివరాల విషయంలో ఈసీ వాదనలను సమర్థిస్తూ నిన్న ఏపీ హైకోర్టు తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈసీ ఉత్తర్వుల్లో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, ఏపీ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ వైసీపీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఇప్పటికే ఈ అంశంలో టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ సుప్రీంకోర్టులో కేవియట్ దాఖలు చేశారు. ఈ క్రమంలో, వైసీపీ కూడా సుప్రీంకోర్టులో కేవియట్ దాఖలు చేసింది. తమ వాదన కూడా విన్న తర్వాతే నిర్ణయం తీసుకోవాలంటూ అత్యున్నత న్యాయస్థానానికి విజ్ఞప్తి చేసింది. ఏపీ హైకోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని కోరింది. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్ ఫారంపై ఆర్వో స్పెసిమన్ సిగ్నేచర్ ఉంటే చాలని, హోదా వివరాలతో కూడిన స్టాంపు లేకపోయినా ఫర్వాలేదని ఇటీవల ఈసీ మార్గదర్శకాలు జారీ చేసింది. అయితే, సంతకంతో పాటు హోదా వివరాలను కనీసం చేతి రాతతో అయినా రాసి ఉండాలని గతంలో ఈసీనే చెప్పిందని వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న ఏపీ హైకోర్టు... ఎన్నికల ప్రక్రియలో తాము జోక్యం చేసుకోలేమని, ఒకవేళ పిటిషనర్ కు అభ్యంతరాలు ఉంటే ఎన్నికల పిటిషన్ దాఖలు చేసుకోవాలన్న ఈసీ వాదనలతో ఏకీభవిస్తున్నట్టు హైకోర్టు స్పష్టం చేసింది. అయితే, ఎల్లుండే (జూన్ 4) ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో, వైసీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించడం ఆసక్తి కలిగిస్తోంది.

# మన ప్రత్యర్థులు దేనికైనా సమర్థులు... కౌంటింగ్ వేళ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి: సజ్జల



ఏపీలో ఎల్లుండి (జూన్ 4) ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో, వైసీపీ కౌంటింగ్ ఏజెంట్లకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి దిశానిర్దేశం చేశారు. కౌంటింగ్ సమయంలో నిబంధనలకు వ్యతిరేకంగా ఏదైనా జరుగుతుంటే, వెంటనే దాన్ని ఎత్తి చూపాలని, ఆర్వో దృష్టికి తీసుకెళ్లాలని సజ్జల స్పష్టం చేశారు. ఏదైనా జరుగుతున్నప్పుడు మౌనంగా ఉండి, ఆ తర్వాత ఎన్ని చేసినా ఉపయోగం ఉండదని, కౌంటింగ్ హాల్లో తప్పు జరిగితే అక్కడికక్కడే అధికారులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. అవసరమైతే ఎన్నికల సంఘం దృష్టికి కూడా తీసుకెళ్లాలని సూచించారు. కౌంటింగ్ ప్రక్రియలో అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్లందరికీ సమాన ప్రాధాన్యత ఉంటుందని, ఎవరి బాధ్యత వాళ్లు సక్రమంగా నిర్వర్తిస్తే నికార్సయిన ఫలితాలు బయటికి వస్తాయని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తి అని తెలిపారు. ప్రజలు వేసిన ఓటుకు న్యాయం జరగాలంటే కౌంటింగ్ ఏజెంట్లు చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఉందని సజ్జల పిలుపునిచ్చారు. మన రాష్ట్రంలో వ్యవస్థల్లో కూడా చొరబడి మేనేజ్ చేయగల ప్రత్యర్థులు ఉన్నందున వైసీపీ కౌంటింగ్ ఏజెంట్లు మరింత అప్రమత్తంగా ఉండాలని సజ్జల స్పష్టం చేశారు. మన రాష్ట్రంలో పోటీ తీవ్రంగా ఉందని, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల నేపథ్యంలో ఎలాంటి కుట్రలకైనా పాల్పడే ప్రత్యర్థులు ఉన్నారని వివరించారు. పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకోవడానికి వ్యవస్థలను మేనేజ్ చేసే అలవాటు ఉన్న వారిని ఎదుర్కొంటున్నామని వ్యాఖ్యానించారు.



## కలెక్టరేట్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జండాగే జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,డిసిపి రాజేష్ చంద్ర,ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.



## పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం,పండ్లు పంపిణీ

## వృద్ధాశ్రమం లో వృద్ధులకు అల్పాహారం, అందజేత

జనసంద్రం న్యూస్ మునగాల పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నకిరికంటి సత్య కిరణ్, అర్చన(లండన్) దంపతుల కుమారుడు అగస్త్య జన్మ దిన సందర్భంగా సహకారం తో మునగాల మండలం ముకుందా పురం గ్రామం లోని ఇందిరా అనాధ వృద్ధాశ్రమం లో వృద్దులకు ఉదయం అల్పాహారం, అరటిపండ్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ మాట్లాడుతూ పందిరి ఫౌండేషన్ వారిని దాతలు సత్య కిరణ్ అర్చన దంపతులను అభినందించారు.అగస్త్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారు యస్ యస్ రావు,ఆశ్రమ సిబ్బంది,జ్యోతి,రాధ తదితరులు పాల్గొన్నారు.



## గౌడ యువజన సంఘం అధ్యక్షులుగా బొడిగే గంగరాజు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి పట్టణంలోనీ గౌడ యువజన సంఘం గౌరవ అధ్యక్షులుగా పుదరీ మధు అధ్యక్షులుగా బోడిగే గంగరాజు గౌడ ఏకగ్రివంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ యువజనసంఘం సభ్యుల ఐక్యత కోసం కృషి చేస్తామని మా ఏన్నికకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని ప్రశాంత్ మేడి రాకేష్ బూరుగు శ్రీనాథ్, బురుగు నరేశ్ జగిరి సాగర్ బొడిగే శ్రీనివాస్ బుర్ర హరీష్ బొడిగే ప్రవీణ్ శ్రావణ్ శ్రీకాంత్ ఉపేందర్ గంగాధర్ మనిచంద్ర సాయి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన జెడ్పీ చైర్మన్

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎన్.శోభారాణి,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బీకు నాయక్,జెడ్పీటీసీలు బీరు మల్లయ్య,కుడుదుల నగేష్,భువనగిరి ఎంపిపి నరాల నిర్మల,ప్రజా ప్రతినిధులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు



జన సముద్రం జూన్ 2 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటై 10 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో భద్రాచలంలో తెలంగాణ ఆవిర్భావ సంబరాలను జరుపుకున్నారు.ముందుగా తెలంగాణ సాధన పోరాటంలో తమ ప్రాణాలు సైతం త్యాగం చేసిన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు తెలంగాణ అమరవీరులకు జోహార్లు పలి కారు.ఈ సందర్భంగా గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ ప్రసంగిస్తూ తెలంగాణ సాధన కోసం శాంతియుతంగా జరిగిన ఉద్యమంలో అన్ని వర్గాల వారు పాల్గొన్నారని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగిన తెలంగాణ ఉద్యమంలో బ్రాహ్మణ సమాజం కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నదని , భద్రాచలం డివిజన్ లో జరిగిన పోరాటంలో అధిక సంఖ్యలో బ్రాహ్మణ పురోహితులు, అర్చకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరాహార దీక్షలు కూడా చేయడం జరిగిందని తెలిపారు.హైదరాబాదులో అధికారికంగా జరిగిన తెలంగాణ ఆవిర్భావ సంబరాలలో పాల్గొన్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో తెలంగాణ దేవుడైన భద్రాద్రి రాముని గురించి పలుమార్లు ప్రత్యేకంగా ప్రస్తావించడం పట్ల భద్రాచలం అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి గ్రహించి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం. వెంకట్రావు ముఖ్యమంత్రి ద్వారా భద్రాచలం నియోజకవర్గ సత్వర అభివృద్ధికి కృషి చేయాలని బ్రాహ్మణ సంఘం వారు తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ సంబరాలలో భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారి గురించి పలుమార్లు ప్రత్యేకంగా ప్రస్తావించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి ఈ సమావేశం ధన్యవాదాలు తెలి య చేసింది. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు స్టేట్ కమిటీ లో అన్ని జిల్లాల నుండి బ్రాహ్మణులకు అవకాశం కల్పించాలని, దేవాలయ ధర్మకర్తలు , ప్రభుత్వ నామినేటెడ్ పదవుల పంపిణీ లో మరియు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో , ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీ లో బ్రాహ్మణులకు తగు ప్రాధాన్యం కల్పించాలని ముఖ్యమంత్రి గారికి ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశంలో ఇంగువ. రామకృష్ణ శాస్త్రి, కోవూరు. సుందర రామశాస్త్రి, ప్రతాపురం. నరసింహాచార్యులు మరింగంటి. రాంబాబు భాస్కరుని. సత్యప్రసాద్ ఆర్. నగేష్ కాదంబరి.కృష్ణ శర్మ సౌమిత్రి. కేశవాచార్యులు చిట్టి. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది కాలం పూర్తి చేసుకున్న తెలంగాణ రాష్ట్రం

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



జనసముద్రం : జూన్ 2 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )సుదీర్ఘ పోరాట ఫలితంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం నేడు దశాబ్ది కాలాన్ని పూర్తి చేసుకుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆదివారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ముందుగా జిల్లా కలెక్టర్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో పది సంవత్సరాలు పూర్తయ్యాయని, రాష్ట్రమంతటా దశాబ్ది వేడుకలను వైభవంగా జరుపుకుంటున్న సందర్భంగా పెద్దపల్లి జిల్లా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాభినందనలు తెలిపారు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు. ఎందరో అమరవీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో దశ, దిశల వెలుగులు విరజిమ్ముతుందని, దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తుందని చెప్పుకునేందుకు మనమంతా గర్వపడుతున్నామని అన్నారు. అటు పరిపాలనలో పారదర్శకతతో పాటు ప్రజలకు జవాబుదారీగా ఉండే విధంగా ప్రజలు తమ సమస్యలు నేరుగా అధికారులకు చెప్పుకునే అవకాశం ప్రజావాణి కార్యక్రమం ద్వారా కల్పించడం జరిగిందని అన్నారు.మహాలక్ష్మి పథకం క్రింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం ప్రభుత్వం కల్పించిందని, మన జిల్లాలో ఇప్పటి వరకు 88 లక్షల 56 వేల మంది మహిళలకు 36 కోట్ల 39 లక్షలకు పైగా నిధులు ఖర్చు చేసి మహిళకూ జీరో టికెట్స్ అందించడం జరిగిందని అన్నారు. గృహ జ్యోతి పథకం క్రింద జిల్లాలో అర్హులైన 1,10,346 కుటుంబాలకు 7 కోట్ల 68 లక్షల సబ్సిడీ భరించి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేశామని, 96 వేల 500 కుటుంబాలకు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా 29 వేల 384 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, ఉద్యోగ నియామకాలతో పాటు జాబ్ క్యాలెండర్ అమలుకు ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టిందని, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4 నియామకాలపై దృష్టి పెట్టి, త్వరలోనే గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయని , ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 11 వేల 62 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిందని కలెక్టర్ అన్నారు.యాసంగి పంటకు పెట్టుబడి సాయంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రైతు భరోసా నిధులు పంపిణీ చేసిందని, మన జిల్లాలోని 1,48,775 మంది రైతుల బ్యాంకు ఖాతాలో 136 కోట్ల 13 లక్షలకు పైగా నిధులు జమ చేశామని అన్నారు ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసి, పాఠశాలలో అవసరమైన పనులన్నీ గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల ద్వారా చేపట్టిందని అన్నారు. పెద్దపల్లి జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేసే దిశగా అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ప్రత్యేకంగా పెద్దపల్లి జిల్లాలో ఉన్న రామగిరి ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్, ఏ.సి.పి. –జి. క్రిష్ణ, ఆర్.డి.ఓ.– బి.గంగయ్య, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు, గంభీరావుపేట్, మండల్ శాఖ ఆమిద్ బాయ్ గారి, ఆధ్వర్యంలో తెలంగాణ, ఆవిర్భావ.పండగ,మహొత్సవం



రాజన్న సిరిసిల్ల జిల్లా, జనసముద్రం.న్యూస్.ప్రతిని.జూన్ 2, తెలంగాణ తల్లి సోనియా గాంధీ గారి ఆశీస్సులతో, ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర, ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, గంభీరావుపేట మండల కాంగ్రెస్. పార్టీ. మండల అధ్యక్షులు. అమిత్ గారి, ఆధ్వర్యంలో (జూన్ 2) ఉదయం 8:00 గంటలకు ప్రారంభ కార్యక్రమంలో, భాగంగా 8:30 నిమిషాలకు జాతీయ పతాకావిష్కరణ, ప్రోగ్రాం చేయడం, జరుగుతుంది. తదనంతరం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ, రాష్ట్రాన్ని ఇవ్వడంలో చేసిన కృషి, మరియు తెలంగాణ, కాంగ్రెస్ రాష్ట్ర ఎంపీలు చేసిన కృషి, గురించి వివరిస్తూ, ఉపన్యాసా ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది,తదనంతరం స్వీట్ల పంపిణీ. కార్యక్రమం. నిర్వహించడం జరుగుతుంది, గంభీరావుపేట్ మండల్ విలేజ్ లోని. మార్కెట్ యార్డులో. కూరగాయ అమ్మే కార్మికులకు , పండ్లు.మరియు మజ్జికా.ప్యాకెట్లు అందజేయడం జరిగింది,వారి యొక్క.సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది, గంభీరావుపేట మండల సీనియర్ నాయకులు ,గ్రామ శాఖ అధ్యక్షులు ,జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు ,ప్రజాప్రతినిధులు యూత్ కాంగ్రెస్ ,మహిళా కాంగ్రెస్ ,ఎన్ ఎస్ యు ఐ మైనారిటీ కాంగ్రెస్ అందరూ ఈ కార్యక్రమాని విజయవంతం, చేయడం జరిగింది, ఈ కార్యక్రమం కు.విచ్చేసి. కార్యక్రమాన్ని విజయవంతం, చేసిన కాంగ్రెస్ పార్టీ. కుటుంబ సభ్యులకు. పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్. గారు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్



## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## -జెండా ఆవిష్కరించిన ఎంపీపీ

చొప్పదండి(జనసముద్రం న్యూస్):మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో 'తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ' వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిలుక రవీందర్ అనంతరం వారు మాట్లాడుతూ నేటితో తెలంగాణ పది ఏళ్లు అనగా ఒక దశాబ్దం పూర్తి చేసుకున్న సందర్భంగా మండల ప్రజలకు తెలంగాణ పదేళ్ల పండుగ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఎందరో అమరవీరల త్యాగాల ఫలితమే మన తెలంగాణ రాష్ట్రం తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన అమర వీరులకు ఘనమైన నివాళి అర్పిస్తూ వారిని స్మరించుకుందాం. ఉద్యమ చరిత్రనే సృష్టించిన మన తెలంగాణ రాష్ట్రం స్వరాష్ట్రం సిద్ధించిన తరువాత నేడు తెలంగాణ పదేళ్ల పండుగ జరుపుకుంటున్నామని అనగా ఒక దశాబ్దం పూర్తి చేసుకొని నవ శకానికి నాంది పలుకుతూ పదకొండవ సంవత్సరంలో అడుగు పెడుతున్న మన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా ఎదిగి దేశాభివృద్ధిలో మరో దశాబ్దం పాటు సుస్థిర స్థానాన్ని పదిల పరచుకొవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వేణు గోపాల్ రావు ఎంపిఓ రాజ్ గోపాల్ రెడ్డి సూపరింటెండెంట్ శ్రావణ్ కుమార్ రావు సీనియర్ అసిస్టెంట్ నారోత్తమ్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్ హరి కృష్ణ టైపిస్ట్ శ్రీనివాస్ ఉపాధి హామీ సిబ్బంది ఆఫీస్ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జనసముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం జూన్ 2 ఆదివారం

ములుగు అసెంబ్లీ మహబూబద్ జిల్లా గంగారం మండల లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు జాతీయ జెండా ఆవిష్కరించారు గౌరవ తెలంగాణ జాతీయ గీతం ఆలపించారు అనంతరం ఉద్యమ కారులకు నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం లో ఎంపీపి సువర్ణపక సరిజన జగ్గారావు వైస్ ఎంపీపి మూడిగా వీరభద్ర పోతాయా యూత్ అధ్యక్షులు విజయ్ కోప్సన్ సయ్యద్ జిల్లా నాయకులు గిరగాని శాంబయ్య మండల ప్రధాన కార్యదర్శి రాధరపు కో%శీ%రయ్య సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గుండగాని శ్రీధర్ మహిళా అధ్యక్షులు నర్సక్కా దనసారి సారయ్య భూక్యా బాలు చింత బక్కయ్య బుర్కా యాదగిరి జెజ్జరీ సమ్మయ్య రాము భారత్ సాంబయ్య పార్శక వీరాస్వామి మోహనరావు సంతోష్ మె%శీ%తిని సురేష్ ఇంక తదితరులు పాల్గొన్నారు ..

# దశాబ్ది కాలం పూర్తి చేసుకున్న తెలంగాణ రాష్ట్రం ::జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 2 అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి. ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా జరిగాయి. వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ విచ్చేసి అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమ అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నకు పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.తెలంగాణ ఆవిర్భావ వేడుకల సం దర్భంగా రాష్ట్ర సాధన పోరాటాలలో అమరులైన వారందరిని స్మరించుకుంటూ,జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగంలో కలెక్టర్ వివరించారు. ఈ వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ లు లెనిన్ వత్సల్ టోప్పో, ఎం.డేవిడ్, ఆర్డీవో ఎల్.అలివేలు వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు , ప్రజలు , మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ జూన్ 2 బీభారతీయ జనతా పార్టీ హుజురాబాద్ పట్టణ శాఖ అధ్యక్షులు గంగిశెట్టి రాజు ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తెలంగాణ సాధించటం కోసం అసువులు బాసిన అమర వీరులకు మరియు పార్లమెంట్ లో తెలంగాణ కావాలని కొట్లాడిన శ్రీ సుష్మా స్వరాజ్ చిన్నమ్మ లకు నివాళులు అర్పించటం జరిగింది.. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ పైళ్ల వెంకట్ రెడ్డి నల్ల సుమన్ సీనియర్ నాయకులు కేసరి శేషయ్య, గూడూరి సత్యనారాయణ రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి తుర్పాటి రాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రావుల వేణు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, పట్టణ ఉపాధ్యక్షులు యాంసాని శశిధర్,తిప్పబత్తిని రాజు, పోతుల సంజీవ్ ,ఓబీసీ మోర్చా అధ్యక్షులు గంట సంపత్ ,ఎస్సి మోర్చా అధ్యక్షులు బోరగాల సారయ్య, బూత్ అధ్యక్షులు రాజేష్ ఖన్నా, నల్ల అజయ్, మొలుగూరి రాజు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## కొండమడుగు కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఎగరవేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్,మాజీ జెడ్పిటిసి భాషబోయిన పెంటయ్య,ముదిరాజ్ మాజీ ఎంపీటీసీ దేశం ముత్యాలు గౌడ్,వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి,గ్రామ పంచాయతీ సెక్రెటరీ అలివేలు,ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు గుండె పాండు,చంద్రగాని కొండల్ గౌడ్,దేవస్థాన కమిటీ చైర్మన్ దేశం శ్రీనివాస్ గౌడ్,మంద పెంటయ్య,మలగారం బాల నరసింహ,వాకిటి చంద్రశేఖర్ రెడ్డి,పంజాల అశోక్ గౌడ్,బండమీది బాల్ నరసింహ,మాజీ వార్డ్ సభ్యులు భాషబోయిన రమేష్ ముదిరాజ్,బండమీది శ్రీరామ్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్,మహంకాళి,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూన్ 2: హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గందే రాధిక మున్సిపల్ ఆవరణలో జెండా వందనం కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మరియు కౌన్సిలర్లు, సిబ్బంది వేడుకల్లో పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

దామరచర్ల మండలం.జూన్ 2.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ అవతర దశాబ్ది దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు,అనంతరం పతా ఆవిష్కరణ చేసి వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ అమరవీరులకు మనమందరం రుణపడి ఉన్నామని వారి ఆశయాలను ఆకాంక్షలను నెరవేర్చేందుకు మనమందరం ఐకమత్యంతో సకలజనుల అభివృద్ధికి పాటుపడాలన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజలు, నిరుద్యోగులు, ఉద్యోగులు, కార్మికులు సంక్షేమం కోసం పాటుపడుతుందని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఎంపీపీ నందిని రవితేజ,మండల కాంగ్రెస్ నాయకులు నాగు నాయక్,మాజీ సర్పంచ్ బంటు కిరణ్,కందుల నరసింహారెడ్డి,గాలం వెంకన్న,లక్కీ నాయక్,బిక్షం చారి,మోహన్ రెడ్డి,సందాల శంబయ, కొండారపు పూర్ణ,గాంధీ,ఓర్సు వెంకటేశ్వర్లు,దావీద్,ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

దామరచర్ల మండలం.జూన్ 2.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామపంచాయతీలో పంచాయతీ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రవికిరణ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ కిషన్ నాయక్,మాజీ సర్పంచ్ రమేష్ జ్యోతి నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట ఈశ్వర్,బిశం మల్లయ్య,వైస్ సర్పంచ్ వడ్డీ వెంకమ్మ,మూడవత్ స్వామి నాయక్,కోట శ్రీనివాసరావు,ఎస్ కే భాష,లీమ నాయక్,రావుల ఆజు,దాసరి కాజా,దాసరి సైదులు,కోట బాబు,వార్డు మెంబర్ అంజమ్మ,గోవింద్ రెడ్డి,సైదిరెడ్డి,చత్తూరు నాయక్,బిల్ కలెక్టర్ సైదులు,మహంకాళి అంజయ్య,ఆశా వర్కర్లు,అంగన్వాడీ వర్కర్లు, నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## రైతు సంఘాల సమావేశం ఏర్పాటు చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి

ఖానాపూర్ జన సముద్రం న్యూస్ జూన్ 2 రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం రాష్ట్ర సచివాలయంలో కౌలు రైతుల సమస్యలు, విత్తనాల సమస్య, పంటల బీమా పథకంపై రైతు సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి వివిధ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించిన సందర్భంగా టీ సాగర్ తెలంగాణ రైతు సంఘం ఎఐ కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారు సమావేశంలో పాల్గొని రాష్ట్రంలో రైతులేదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సమావేశంలో ఇతర రైతు సంఘాల ప్రతినిధులు జి చిన్నారెడ్డి, కోదండ రెడ్డి, అన్వేష్ రెడ్డి, పశ్య పద్మ, నల్లమల వెంకటేశ్వరరావు, కన్నెగంటి రవి,విస్సా కిరణ్,పాకాల శ్రీహరిరావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## దశ దిన కర్మ కు హాజరై పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం జూన్ 2 2024 మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం కొమా ట్లగూడెం గ్రామని కి చెందిన ముదురుకోల్ల నర్సయ్య వయసు 60 సం.అనారోగ్యం తో గత 10 రోజుల క్రితం చనిపోగా ఈ రోజు నర్సయ్య దశ దిన కర్మలకు హాజరై అతని కుమారులు ముదురుకొల్ల సాంబయ్య .పాని.సదానంద%శీ% భార్య ను కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన గంగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వైస్ ఎంపీపి ముడిగా వీరభద్ర పోతాయా ధనసరి సారయ్య నర్శక్క రాదరపు కొమరయ్య దార చిరంజీవి తదితరులు ఉన్నారు



## జన్నారం లో భారీ వర్షం

ఖానాపూర్ జన సముద్రం న్యూస్ జూన్ 2ఆదివారం రెండు గంటలకు జన్నారంలో ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది ఈదురుగాలులకు పెద్దపెద్ద వృక్షాలు రోడ్డుకు అడ్డంగా పడిపోయాయి



## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మహా కవులు దాశరథి కృష్ణమాచర్యులు, రంగాచర్యులు లకు నివలు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 2 మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం లో అనంతరం తెలంగాణ ఇచ్చినా తల్లి సోనియా గాంధీకి పాలాభిషేకం స్థానిక మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ చిన్నగుడూరు మండల అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, టౌన్ అధ్యక్షులు బత్తెం రమేష్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ హాజరు అయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ చిన్నగూడూరు ఉద్యమాల గడ్డ అని ప్రత్యేక రాష్ట్రం సాధన కోసం ఈ గడ్డ నుంచే మొదటి వరుసలో నా తెలంగాణ కోడి రతనాల వీణ అని వెలిగితే చాటిన మహా కవులు జన్మించిన పుణ్యస్థలమని పోరాటాల స్ఫూర్తితో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నం అన్నారు. అదేవిధంగా మన చిన్నగూడూరు మండలాన్ని కూడా పోరాడే సాధించుకున్నామని గుర్తు చేశారు. అనంతరం మహాకవులు దాశరథి కృష్ణమాచార్యులు, రంగాచార్యుల విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మండల ప్రధాన కార్యదర్శి సుధాగానీ నాగేష్, సీనియర్ నాయకులు రంగారెడ్డి, దొంగరి నరసయ్య, నాయకులు బిక్కు నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు జహంగీర్ పాషా, కో ఆప్షన్ మెంబర్ మీర్జా మోసిన బెగ్, మండల యూత్ అధ్యక్షులు వెంకన్న ముదిరాజ్, యూత్ ప్రధాన కార్యదర్శి దాసరి రాజు ముదిరాజ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు మోహన్, పట్ల కిరణ్, భద్రయ్య, యకాన్న, సుధాకర్, ఆదామ్, గాడి పెల్లి జీవన్, ఉప్పలయ్య, బొల్లు యాకన్న, మెతుకు రాజేశ్వర్ రెడ్డి, 10 గ్రామాల అధ్యక్షులు, మండల నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

### ప్రతి ఒక్కరి ఆత్మగౌరవం కాపాడడమే ప్రజా తెలంగాణ: బీపీ నాయక్

బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, జూన్ 2:- తెలంగాణలో బానిసత్వం, దొరల పోకడ పోయి స్వేచ్ఛాయుత అసలైన ప్రజా తెలంగాణ వైపు పయనిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు బీపీ నాయక్ అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకలలో ఆయన పాల్గొని తెలంగాణ అమరవీరులను స్మరించుకొని జాతీయ నాయకులకు తెలంగాణ వీరులకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి సమాన హక్కులను కల్పిస్తూ రాష్ట్ర ఆదాయాన్ని అన్ని వర్గాల వరకు సమానంగా పంచుతామని, అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ ప్రగతి దిశగా రాష్ట్రాన్ని నడుపుతూ దేశంలోనే తెలంగాణ మోడల్ ను ఆవిష్కరిస్తామని అని అన్నారు. ఎగ్జిట్ పోల్స్ గురించి మాట్లాడుతూ, మారుతున్న కాలంలో ఎగ్జిట్ పోల్స్ కి ప్రాచుర్యం సంతరించిందని, అలాగే ఎగ్జిట్ పోల్స్ వ్యాపారమైందని తెలియజేశారు. రాష్ట్రంలో సుమారు 1200 కోట్ల రూపాయలు బెట్టింగ్ రూపంలో చేతులు మారుతున్నాయని, వీటిలో కొంత షేర్స్ ఎగ్జిట్ పోల్స్ యాజమాన్యాలకు వెళ్తాయని, దయచేసి ఎగ్జిట్ పోల్స్ ట్రాప్ లో పడి నష్టపోవద్దని సూచించారు. జూన్ 4న ఎగ్జాక్ట్ పోల్ ఫలితాలను ఆస్వాదించమని, రాష్ట్రంలో అత్యధిక ఎంపీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తాదని తన అభిప్రాయాన్ని తెలియజేశారు.



## జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే రోహిత్

జనసముద్రం న్యూస్, జూన్ 2, మెదక్మెదక్ జిల్లా కేంద్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆవిష్కరించారు అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కౌన్సిలర్స్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## ప్రార్ధన మందిరానికి ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ నాయకులు

జనసముద్రం న్యూస్ గాంధారిగాంధారి మండల కేంద్రంలోని గత పది రోజుల నుండి ఈదురు గాలులతో కూడిన వర్షం వల్ల చర్చి పై కప్పు పూర్తిగా దెబ్బ తిన్నది. ఈ విషయం తెలుసుకున్న గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తూర్పు రాజుగారు. చర్చి ఫాదర్ ద్వారా ఇట్టి విషయాన్ని తెలుసుకుని పైకప్పు మరమత్తులకు పదివేల రూపాయల. 10000/ విరాళాన్ని చర్చి ఫాదర్ కు కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా అందించడం జరిగింది కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బెజగం సంతోష్. లైన్ రమేష్. బొమ్మని బాలు. గంగి రామకృష్ణ. దేమీ శ్యామ్. యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గంగ సంతోష్. మరియు చర్మల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గైన సాయిలు. సకారం తదితరులు పాల్గొన్నారు



## ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడో అసెంబ్లీ ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో రోడ్డు విస్తరణ పనులు నిలిపివేత ఇబ్బందులు ఎదుర్కొంటున్న మండల ప్రజలు

జన సముద్రం న్యూస్ గాంధారి 2 జూన్ కామారెడ్డి జిల్లా గాంధారి వయా నల్లమడుగు లింగంపేట్ రోడ్డు సాంక్షన్ అయ్యి గత ప్రభుత్వంలో ఈ ఏడాదికి మొదలుకొని మూడు సంవత్సరాలు గావస్తుండగా ఇప్పటివరకు కంప్లీట్ కాలేదు అంటే ఏ రేంజ్ లో ఉందో చూస్తే తెలిసిపోద్ది ఇదేంటి అని కాంట్రాక్టర్ ను వివరణ కోరగా అసెంబ్లీ ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో రోడ్డు విస్తరణ పనులు నిలిపివేయడం జరిగిందని చెబుతున్నారు గత ప్రభుత్వం కోట్ల రూపాయలతో సాంక్షన్ చేయించిన నేపథ్యంలో గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అదే అరుదుగా తీసుకొని కాంట్రాక్టర్ పూర్తిగా నిర్లక్ష్య ధోరణి వహిస్తున్నారు ఎప్పుడు అడిగినా ఏదో ఒక సాకు చెబుతున్నారు బిల్లు పడడం లేదంటూ ఎలక్షన్ కోడ్ ఉందంటూ వర్షాకాలం వస్తే వరద బీభత్సం ఎక్కువగా ఉందంటూ చెబుతున్నారు దీంతో ఉన్న రోడ్డు ధ్వంసం ఐ అటు మండల ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు తలెత్తుతున్నవి కాంట్రాక్టర్ పట్టుకున్న పని పూర్తి వంతెన కాగా వంతెనకు ఇరువైపులా కిలోమీటర్ పొడవుల సింగిల్ రోడ్డు నుండి డబుల్ రోడ్డుగా విస్తరించడానికి ఇంకా కూడా పూర్తి చేయకపోవడంపై వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రాబోయే 20 రోజులలో వర్షాలు పడతాయి వంతెన పోసి కూడా నిరుపయోగంగా అయిపోతుందని వాహనదారులు చెబుతున్నారు కాబట్టి దీనిపై అధికారులు స్పందించి రోడ్డు వెంటనే వేయించాలని వాహనదారులు కోరుతున్నారు



## నెమరగోములలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్. 02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ శిరీష.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి,ఎంపిటిసి భీమ్లా నాయక్,మాజీ సర్పంచ్%ꠑ%పిఎసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు,మాజీ ఎంపిటిసి పాలకూర జంగయ్య గౌడ్,మాజీ ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు కోరిమిల్ల కృష్ణారెడ్డి,నాయకులు సంకూరి కృష్ణ,సంకూరి బాలయ్య,ఆమిదాల శ్రీధర్ గౌడ్,ఎండి.సాదక్ ఖాన్,మెట్టు శ్రీకాంత్ రెడ్డి,అంగన్వాడీ టీచర్ బాల సరస్వతి,గ్రామపంచాయతీ సిబ్బంది గడ్డం ఈశ్వర్,పంపరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగరం ఇక మనదే. జూన్ 1వ తేదీ అర్ధరాత్రి నుండి బంధం తెగిపోయింది







జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 2 జూన్ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజనతో కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి, అవశేష ఏపి రాష్ట్రాలకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా పదేండ్ల గడువు జూన్ 1వ తేదీ అర్ధరాత్రి తో ముగిసింది.హైదరాబాద్ తో ఉన్న పదేండ్ల ఉమ్మడి రాజధాని బంధం సమాప్తమైంది.హైదరాబాద్ )భాగ్యనగరం) ఇక పూర్తిస్థాయిలో తెలంగాణ రాష్ట్ర రాజధానిగా కొనసాగనున్నది.విభజన చట్టంలో సెక్షన్ 5 ప్రకారం స్పష్టత వెసలు బాటు ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ మాత్రం తన పరిపాలన కేంద్రాన్ని హైదరాబాదు నుంచి ఆ రాష్ట్రానికి తరలించనున్నది.అక్కడే సొంతంగా సచివాలయం, అసెంబ్లీ, రాజ్ భవన్, హైకోర్టులను నిర్మించుకున్నది.దీంతో ఆచరణలో ఆ రాష్ట్ర రాజధానిగా అమరావతి కొనసాగుతున్న విభజన చట్టం ప్రకారం హైదరాబాద్ మాత్రం ఉమ్మడి రాజధానిగా మొన్నటి వరకు కొనసాగింది.ఉమ్మడి రాష్ట్ర విభజనతో కొత్తగా ఏర్పడిన తెలంగాణ, అవశేష ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు హైదరాబాద్ మహానగరం 2014 జూన్ 2 తేదీ నుండి ఉమ్మడి రాజధానిగా కొనసాగింది.పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం పదేళ్లపాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగాలన్న నిబంధనతో 2024 జూన్ 1వ తేదీ అర్ధరాత్రి వరకు రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా చెల్లుబాటు కాగా అర్ధరాత్రి తర్వాత నుంచి హైదరాబాద్ (మహానగరం) కేవలం తెలంగాణ రాష్ట్రానికి పూర్తిస్థాయి రాజధానిగా ఉండనున్నది.కానీ.. ఎన్నికల కోడ్ కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు.లేక్ వ్యూ గెస్ట్ హౌస్ రాజ్ భవన్ కు సమీపంలో ఉండడంతో దానిని సీఎం క్యాంపు కార్యాలయంగా వాడుకోవడంపై ప్రభుత్వ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి.మరో రెండు భవనాలపై కేంద్ర హెూంశాఖ స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉంది.కొన్ని వివాదాలు న్యాయస్థానం పరిధిలో ఉండగా మరికొన్ని రెండు రాష్ట్రాల మధ్య సంప్రదింపుల దశలో ఉన్నాయి.అప్పుల విభజనతో పాటు కొన్ని డిపార్ట్మెంట్ల హెడ్ క్వార్టర్ నిర్వచనంతో బ్యాంకు ఖాతాలోని డిపాజిట్ల పంపిణీ జరగాల్సి ఉన్నది.ఇది ఏమైనా హైదరాబాద్ మహానగరం (భాగ్యనగరం) తెలంగాణకు "గుండెకాయ" లాంటిదని మేధావి వర్గాలు అభివర్ణించిన విషయం విధితమే.ఉజ్వల భవితవ్యంలో ప్రపంచ దేశాలతో హైదరాబాద్ మహానగరం కు సత్సంబంధాలు మరింత నెలకొననున్నాయి.

## చిందు కళాకారులను ఆర్థికంగా ఆదుకోవాలి






జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 2 జూన్తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాల కాలం ముగియడంతో విజయవంతంగా దశాబ్ది వేడుకలు జరుపుకున్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషిచేసిన ప్రజా సంఘాలతో పాటుగా ఎన్నో రకాల కళాకారులు ఉద్యమంలో పిడికిలి బిగించారు.చిందు కళాకారులు,మాదిగ డప్పు కళాకారులు, బుడిగజంగాలు, శారదగాలు, వారికి ఉపాధి లేకపోవడంతో కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి దాపురించింది.అర్హులైన వారిని ప్రభుత్వం గుర్తించి పింఛను రూపంలో ప్రతి నెల 20వేల మొత్తాన్ని అందజేయాలని కళాకారులు కోరుకుంటున్నారు.చిందు కళాకారులు, బుడిగజంగాలు, శారదగాలు, మాదిగ డప్పు కళాకారులను వారిలోని ప్రతిభా సామర్థ్యం, నైపుణ్యాలను గుర్తించి "నంది" అవార్డులను, ఆస్కార్ అవార్డులను అందజేసి శాలువాలతో, మేమేంటోలతో సత్కరించాలని కోరుతున్నారు.అర్హులైన చిందు కళాకారులను గిన్నీస్ రికార్డు స్థాయిలో వారిని కూడా నమోదు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.బొమ్మలు గీసే కళాకారులకు బోకేలు, మెమెంటోలు ప్రతి ఏటా జూన్ 2న సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందజేయాలి.




## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

బీబీనగర్ మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎరుకల సుధాకర్ గౌడ్,జెడ్పీటీసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి,ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపిపి వాకిటి గణేష్ రెడ్డి,మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు గోరుకంటి బాలచందర్,ఎంపిటిసిలు పంజాల రామాంజనేయులు గౌడ్,గోలి నరేందర్ రెడ్డి,టంటం భార్గవ్,మాజీ ఎంపీటీసీ పంజాల వెంకటేష్ గౌడ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఎండి దస్తగిరి,నాయకులు బింగి శ్రీనివాస్,పంజాల సత్తయ్య గౌడ్,ఆంజనేయులు శర్మ తదితరులు పాల్గొన్నారు




## వందల్లో పెట్టుబడితో లక్షల్లో రాబడి.. ఆ పోస్టాఫీసు పథకంతోనే సాధ్యం

పెట్టుబడుల్లో చిన్న పొదుపు పథకాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఎందుకంటే అవి మార్కెట్–అనుసంధానం కాని పథకాలలో డబ్బును డిపాజిట్ చేయడానికి ప్రజలను అనుమతిస్తాయి. పొదుపు పథకాలు వారికి హామీనిచ్చే రిటర్న్లను అందిస్తాయి. మెచ్యూరిటీపై అసలు మొత్తాన్ని తిరిగి ఇస్తాయి. మారుమూల గ్రామాల నుండి పెద్ద నగరాల వరకు ప్రజలకు అందించే అనేక చిన్న పొదుపు పథకాలను పోస్ట్ ఆఫీస్ నిర్వహిస్తుంది.నేషనల్ సేవింగ్స్ రికరింగ్ డిపాజిట్ ఖాతా (ఆర్డీ), లేదా పోస్ట్ ఆఫీస్ ఆర్డీ అలాంటి పథకంగా నిలుస్తుంది.భారతదేశంలో గ్రామాల్లో పెట్టుబడిపై ఆసక్తిని కలిగించాలనే పోస్టాఫీసుల ద్వారా వివిధ పొదుపు పథకాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో నేషనల్ సేవింగ్స్ రికరింగ్ డిపాజిట్ ఖాతా అత్యంత ప్రజాదరణ పొందింది. పెట్టుబడుల్లో చిన్న పొదుపు పథకాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఎందుకంటే అవి మార్కెట్–అనుసంధానం కాని పథకాలలో డబ్బును డిపాజిట్ చేయడానికి ప్రజలను అనుమతిస్తాయి.





## చిన్న పోలు శంకరమ్మ అద్భుత అన్నదానం

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జూన్ 02ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలం బుజ్జివారిపల్లి పంచాయతీ దాజివారిపల్లి గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు చిన్నపోలు శివారెడ్డి ఐదవ వర్ధంతి సందర్భంగా వారి ధర్మపత్ని శ్రీమతి శ్రీ శంకరమ్మ ఓబులవారిపల్లి మండలం అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం సందర్శించి పేద విద్యార్థులకు దివ్యాంగులకు వృద్ధులకు అద్భుత అన్నదానం ఆదివారం ప్రత్యేక స్పెషల్ భోజనాలు స్పెషల్ స్వీట్లు కారా గారా అందరికీ వడ్డించి అనంతరం బాటసారులను ప్రత్యేకంగా ఆహ్వానించి అద్భుత అన్నదానం జరిపించారుఇలాగే అన్నదానం జరిపించవలసిన దాతలు పెళ్లి రోజులకు పుట్టినరోజులకు మరియు ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించదలచిన దాతలు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 970310575 59014184279,850100538478 93 6039 01

## అమర వీరులని స్మరించుకుందాం



జనసముద్రం మేడ్చల్ మల్కాజిగిరి న్యూస్ (ప్రతినిధి) జూన్2చీర్యాల గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఆఫీసర్ బశివరావు ఆధ్వ ర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం 10 సంవత్సరాలు పూర్తిఅయిన సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి, తెలంగాణ కోసం ప్రాణాలను అర్పించిన అమం ౕవీరు లను స్మరించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో చీర్యాల వివిధ పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# గోరంత అందం..

అతివల అందంలో చేతిగోర్లది ప్రత్యేక స్థానం. గోర్ల అందాన్ని ఇనుమడించేందుకు రకరకాల క్లీనర్లు, పాలిష్‌లు వాడుతుంటారు. అయితే మహిళలు తరుచుగా వాడే నెయిల్ పాలిష్‌తో క్యాన్సర్ ముప్పు ఉందంటున్నారు నిపుణులు. గోరు పగుళ్లు ఏర్పడినప్పుడు, బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్లకు దారితీస్తుంది. నెయిల్ పాలిష్‌లోని రసాయనాలు గోళ్లలోకి ప్రవేశించి శరీర ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. జెల్ నెయిల్ పాలిష్‌పై ప్రసరించిన కాంతి యూవీ కిరణాలుగా మారుతుందట. యూవీ కిరణాలు చర్మక్యాన్సర్‌కు దారితీస్తాయి. అంతేకాదు అకాల వృద్ధాప్య ప్రమాదాన్ని పెంచుతాయి. కాబట్టి జెల్ పాలిష్ వేసుకునే ముందు వేళ్లపై సన్‌స్క్రీన్ లోషన్ అప్లయ్ చేయడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. రోజుకోసారి నెయిల్ పాలిష్ మార్చుకునే అలవాటు ఉన్నవాళ్లు ఆ పద్ధతికి స్వస్తి పలకడం మంచిది. ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే గోర్లకు రంగులు అద్దండి. తక్కువ రసాయనాలు కలిగిన బ్రాండ్లను కొనుగోలు చేయడం మరీ మంచిది. గోరంత అందం కోసం కొండంత కష్టం కొనితెచ్చుకోలేం కదా!



# ఇస్మార్ట్ ఫోర్క్




ఆహారం పద్ధతిగా తింటేనే ఒంటబడుతుందని పెద్దల మాట. బాగా నమిలి తింటే మంచిదని కూడా చెబుతుంటారు. కానీ, అంత తీరిగ్గా కూర్చొని తినే సమయం పట్నవాసులకు ఎక్కడిది? ఓటీటీకి గంటల తరబడి అతుక్కుపోయినప్పుడు కనిపించని గడియారం.. తిండి దగ్గరికి వచ్చేసరికి టక్కున గుర్తొస్తుంటుంది. పైగా చేతితో తినే అలవాటూ తప్పిపోయింది. కంచంలో ఏం వడ్డించినా స్పూన్‌తో పైపైన టచ్ చేస్తూ.. మెరుపువేగంతో తినడం రివాజుగా మారింది. ఇలా వేగంగా తినేవాళ్లను అదుపు చేయడానికి పుట్టుకొచ్చింది ఈ స్మార్ట్ ఫోర్క్. దీన్ని ఉపయోగించినప్పుడు ఎంత వేగంగా తింటున్నామో ట్రాక్ చేయొచ్చు. నిమిషానికి ఎన్ని ముద్దలు హాంఫట్ చేశారో ఫోన్‌లో తెలియజేస్తుంది. మితిమీరిన వేగంతో తింటుంటే వైబ్రేట్ అవుతూ 'నిదానమే ప్రధానం' అని హెచ్చరిస్తుంది. ఏ పూటకాపూట ఎన్ని ముద్దలు, ఎంత వేగంగా తిన్నామో, ఎంత సమయం భోజనం చేశామో.. అన్నీ ఫోన్‌లో చూసుకోవచ్చు. లెక్క ఎక్కువైనా ఫర్వాలేదు టైమ్ తక్కువ కాకుండా చూసుకోమని సున్నితంగా హెచ్చరిస్తుందన్నమాట. భలేగా ఉంది కదా ఈ ఇస్మార్ట్ ఫోర్క్. ఫోర్క్‌తోపాటు స్మార్ట్ చెంచాలు లభ్యమవుతున్నాయి. ఆన్‌లైన్ అంగట్లో రకరకాల బ్రాండ్లకు చెందినవి అందుబాటులో ఉన్నాయి.



# చల్లని పానీయాలు!

**వేసవి తుదకు వచ్చింది. అకాల వర్షాలు ఓ రెండు రోజులు వాతావరణాన్ని చల్లబరచినా.. మళ్లీ వేడి రాజుకుంటున్నది. రోళ్లు పగిలేంత కాకున్నా.. రోహిణి కార్తె కొద్దికొద్దిగా ముదురుతున్నది. ఈ ఉష్ణతాపానికి విరుగుడు పడకపోతే శరీరం డీహైడ్రేట్ అవుతుంది. ఇందుకోసం నీళ్లతోపాటు పండ్లరసాలు, కాయగూరల సలాడ్లు తీసుకోవడం తప్పనిసరి. భానుడి భగభగల నుంచి తప్పించుకోవడానికి ఈ పానీయాలు ప్రయత్నించండి.**

హెర్బల్ టీ వేసవి తాపాన్ని చాలావరకు తగ్గిస్తుంది. దీనిలో అనేక రకాల ఫ్లేవర్లు ఉంటాయి. హెర్బల్ టీలో కెఫీన్ ఉండదు. యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్, మినరల్స్ ఉంటాయి. ఇవి కిడ్నీ, లివర్ మీద ఒత్తిడి తగ్గించి అక్కడ పేరుకున్న టాక్సిన్స్‌ని బయటికి పంపేస్తాయి. గ్రీన్ టీ, హైబిస్కస్ టీ ఇందుకు బాగా పనిచేస్తాయి. ఒత్తిడిని తగ్గించి మనసుకు ప్రశాంతతను చేకూర్చుతాయి. సుఖంగా నిద్రపోవడానికి చామోమిల్ టీ, లావెండర్ టీ పుచ్చుకుంటే మంచిది.

సబ్జా గింజలను రాత్రంతా నానబెట్టి నిమ్మరసంతో తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన సూక్ష్మపోషకాలు అందుతాయి. ఫైబర్, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న ఈ పానీయం శక్తి స్థాయులను పెంచుతుంది. జీర్ణక్రియకు సాయపడుతుంది. శరీరంలో నీటి నిల్వలను స్థిరంగా ఉంచుతుంది.

పచ్చిమామిడితో తయారుచేసే ఆమ్ పన్నా షర్బత్ శరీరాన్ని ఉత్తేజపరుస్తుంది. తీపి, పులుపు కలగలసిన రుచితో ఉండే దీనిలోని విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డీ హైడ్రేట్ బారిన పడకుండా కాపాడుతాయి.

మజ్జిగ చేసే మేలు అంతా ఇంతా కాదు. ఇది శరీరానికి తేమను అందిస్తుంది. పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. వేడిని నియంత్రిస్తుంది.

స్మూతీలను అల్పాహారంలో భాగంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. శరీరానికి తగిన పోషణ అందించడానికి సీజనల్ పండ్లు, డ్రై ఫ్రూట్స్‌తో తయారుచేసిన స్మూతీలను తాగడం మంచిది.



## కోసిన పండ్ల ముక్కలు రంగు మారొద్దంటే

# ఈ టిప్స్ పాటించండి!

సాధారణంగా యాపిల్ లాంటి కొన్ని పండ్లను కోసినప్పుడు ఆ పండ్ల ముక్కలు రంగు మారుతాయి. అలా రంగు మారకుండా ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటించాలి. పండ్లు కోసినప్పుడు రంగు మారడానికి కారణం ఆక్సిడేషన్ ప్రక్రియ. ఈ ఆక్సిడేషన్ ప్రక్రియ జరగకుండా నిలువరించగలిగితే పండ్ల ముక్కలు రంగు మారకుండా ఉంటాయి. ఈ ఆక్సిడేషన్ ప్రక్రియను నిలువరించడానికి పలు చిట్కాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం..

**చిట్కాలు..**

- పండ్లను నీళ్ల మధ్యలో ఉంచి కోసినట్లయితే ఆక్సిడేషన్ ప్రక్రియను ఆపవచ్చు. దీనివల్ల పండ్ల ముక్కలు బ్రౌన్ రంగులోకి మారకుండా తాజాగా కనిపిస్తాయి.
- అదేవిధంగా కోసిన పండ్ల ముక్కలను అల్లం ద్రావణంలో వేస్తే కూడా రంగు మారకుండా ఉంటాయి. అల్లంలో ఉండే సిట్రిక్ యాసిడ్ ఆక్సిడేషన్ ప్రక్రియను నిలిపివేస్తుంది.
- ఒక బౌల్‌లో కొంచెం ఉప్పు వేసి అందులో పండ్ల ముక్కలను వేసి బాగా కలుపాలి. ఒక నిమిషం తర్వాత నీటితో శుభ్రం చేసి పక్కన పెట్టుకుంటే అవి రంగు మారకుండా ఉంటాయి.
- గోరు వెచ్చని నీటిలో ఒక టేబుల్ స్పూన్ తేనె వేసి కలుపాలి. అందులో పండ్ల ముక్కలను వేసి, 30 సెకన్ల తర్వాత బయటకు తీయాలి. ఇలా చేస్తే సుమారు 8 గంటలపాటు పండ్ల ముక్కలు రంగు మారకుండా తాజాగా కనిపిస్తాయి.
- ఒక బౌల్‌లో నీళ్లు పోసి ఒక స్పూన్ నిమ్మరసం వేసి బాగా కలుపాలి. తర్వాత దానిలో పండ్ల ముక్కలను వేసి తీసినట్లయితే రంగు మారకుండా ఫ్రెష్‌గా ఉంటాయి. నిమ్మరసం అందుబాటులో లేకపోతే పైనాపిల్ లేదా ఆరెంజ్ జ్యూస్ కూడా వాడవచ్చు. వాటిలో కూడా సిట్రిక్ యాసిడ్ ఉంటుంది.



## ముఖారవిందం కోసం

# మంచు మర్దన చేసేద్దాం

కాలం ఏదైనా స్కిన్ కేర్ తప్పనిసరి. లేదంటే చర్మంపై ట్యాన్ ఏర్పడి ముఖారవిందం ముడుచుకుపోయినట్టు అవుతుంది. ఎండ వేడిమికి కమిలిపోయిన చర్మానికి తిరిగి నిగారింపు తెచ్చేందుకు చాలామంది పార్లర్లకు వెళ్తుంటారు. అయితే, ఐస్ ఫేషియల్‌తో ఇంటి పట్టునే ముచ్చటైన రూపాన్ని సొంతం చేసుకోవచ్చు. చర్మాన్ని సహజంగా, ఆరోగ్యంగా ఉంచడంలో ఐస్ ఫేషియల్ ముఖ్యపాత్ర పోషిస్తుంది. దీనిని క్రయోథెరపీగా చెబుతారు. ఐస్ లేదా కోల్డ్ క్రంపెస్‌లను ఉపయోగించి ముఖానికి రాసుకోవాలి. ఐస్ క్యూబ్స్‌ని మృదువైన క్లాత్‌లో వేసి మర్దన చేసుకోవాలి. కోల్డ్ ఫేషియల్ రోల్స్‌ను కూడా ఉపయోగించొచ్చు. ముఖంపై ఉండే చర్మానికి నిగారింపు ఇవ్వడమే కాకుండా వేడి నుంచి కూడా ఉపశమనాన్ని ఇస్తుంది. చల్లగా ఉండే ఐస్‌తో మసాజ్ చేయడం వల్ల చర్మంపై ఉండే రక్తనాళాలు సంకోచిస్తాయి. రక్త ప్రసరణ మెరుగవుతుంది. స్కిన్ టోన్ మెరుగవుతుంది. కళ్లు ఉబ్బడం తగ్గుతాయి. కంటి కింద ఉండే నల్లటి వలయాలు క్రమంగా మాయమవుతాయి. మొటిమల సమస్యతో ఐస్ ఫేషియల్ మంచి పరిష్కారం. మొటిమల వల్ల వచ్చే వాపు, మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. చర్మంపై జిడ్డు కూడా తగ్గుతుంది.

**ఈ జాగ్రత్తలు తప్పనిసరి..**

ఐస్ ఫేషియల్ చేసుకునే ముందు ముఖాన్ని నీటితో శుభ్రం చేసుకోవాలి. ముఖంపై దుమ్ము లేకుండా చూసుకోవాలి. ఐస్‌క్యూబ్‌ను నేరుగా ముఖంపై పెట్టుకోకూడదు. సాఫ్ట్ టిష్యూలోగానీ, కాటన్ క్లాత్‌లో గానీ ఐస్ క్యూబ్ వేసుకొని ముఖంపై నెమ్మదిగా మసాజ్ చేయాలి. లేదంటే కోల్డ్ ఫేషియల్ రోలర్‌ని ఉపయోగించాలి. ఒకటి నుంచి రెండు నిమిషాలు మసాజ్ చేసిన తర్వాత కాసేపు ఆపాలి. లేదంటే చల్లదనానికి మంటపుడుతుంది.